# యుద్ధ వీరునిగా కాదు, బాబా యొక్క
# హృదయసింహాసనాధికారిగా అవ్వండి.... 3-11-81

దూరదేశంలో ఉండే పరదేశీ బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు దూరదేశంలో ఉండే పరదేశీ తన యొక్క పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. పిల్లలకు కూడా స్వదేశం యొక్క స్మృతి ఇప్పించడానికి వచ్చారు మరియు సమర్ధంగా చేసి వెంట తీసుకువెళ్ళడానికి వచ్చారు. స్వదేశం స్మృతిలోకి వచ్చింది కదా? ఇది పరాయి దేశం మరియు పరాయిరాజ్యం దీనిలో అన్నీ పాతవేపాతవి కనిపిస్తాయి. వ్యక్తులను చూసినా, వస్తువులను చూసినా ఎలా కనిపిస్తాయి? అన్నీ శిధిలావస్థకు వచ్చేసాయి. నలువైపుల అంధకారం నెలకొని ఉంది. అటువంటి దేశంలో మీరందరు బంధనాలలో బందీ అయిన బంధనయుక్త ఆత్మగా అయిపోయారు అటువంటి సమయంలో బాబా వచ్చి స్వ స్వరూపం మరియు స్వదేశం యొక్క స్మృతి ఇప్పించి బంధనముక్తులుగా చేసి స్వదేశం తీసుకువెళ్తున్నారు. వెనువెంట స్వరాజ్యాధికారిగా చేస్తున్నారు. కనుక పిల్లలందరు స్వదేశం వెళ్ళడానికి తయారుగా ఉన్నారా? మీరు ఒక డ్రామా చూపిస్తారు కదా - స్వర్గంలోకి వెళ్ళాలని ఉన్నా కానీ ఎవరో విశేషమైన వారు మాత్రమే వెళ్ళగలరు. అలాగే మీరు కూడా వెళ్తాము వెళ్తాము .... అనేవారు కాదు కదా? కర్మలఖాతా పూర్తి చేసుకున్నారా లేక ఇప్పుడు ఏదైనా కొద్దిగా ఉందా? మీ కర్మలఖాతా సమాప్తి యొక్క సమారోహం జరుపుకున్నారా లేక ఇప్పటి వరకు తయారీలు చేస్తున్నారా? అంతిమంలో ఈ సమారోహం జరుపుకుంటాము అని భావించడంలేదు కదా? సమాప్తి సమారోహం ఇప్పుడు జరుపుకున్నప్పుడే అంతిమంలో సంపూర్ణత యొక్క సమారోహం జరుపుకుంటారు. ఈ పాత కర్మలఖాతాను సమాప్తి చేసుకోవాలి. అది ఇప్పటినుండే చేయాలి అటువంటి చాలా సమయం యొక్క బంధనముక్త ఆత్మయే చాలా సమయం యొక్క జీవన్ముక్తి పదవిని పొందుతుంది. అంతిమం వరకు యుద్ధం చేసేవారు యుద్ధవీరునిగానే ఉండిపోతారు. **ఎవరైతే అంతిమం వరకు యుద్ధజీవితంలో ఉంటారో వారికి ఏమి ప్రాలబ్ధం ఉంటుంది?** వీరుని జీవితం అనేది బాల్యం. ఇప్పుడు స్వరాజ్యాధికారిగా అయిపోయారు కదా! స్మృతి యొక్క తిలకధారులుగా, బాబా యొక్క హృదయ సింహాసనాధికారులుగా అయ్యారు. సింహాసనాధికారులు వీరునిగా ఉంటారా? యుద్ధానికి ప్రాలబ్ధంగానే సింహాసనం మరియు కిరీటం లభించాయి. ఇది వర్తమాన ప్రాలబ్ధం లేక ప్రత్యక్షఫలం. ఇది లభించలేదా? సంగమయుగం యొక్క ప్రాలబ్ధం పొందారా లేక పొందాలా? ఏమి పాట పాడుతున్నారు? పొందవలసినదంతా పొందారా లేక పొందాలా? వర్తమాన ప్రాలబ్ధంతో భవిష్య ప్రాలబ్ధానికి సంబంధం ఉంది కదా అంటే భవిష్యప్రాలబ్ధం 2500 సంవత్సరాలు అయితే వర్తమాన ప్రాలబ్ధం అంతిమంలో 5 నెలలు లేదా 6 నెలలు లేక 5 రోజులు, లేక 4 గంటలు ... ఇలా ఉంటుందా? లేక చాలా సమయం ఉంటుందా? ఒకవేళ సంగమయుగం యొక్క ప్రాలబ్ధం చాలా సమయం లేకపోతే చాలా సమయం భవిష్య ప్రాలబ్ధం ఎలా లభిస్తుంది? అక్కడ 2,500 సంవత్సరాలు అయితే ఇక్కడ 25 సంవత్సరాలైనా ఉండదా? డైరెక్ట్ బాబాకి పిల్లలుగా అయ్యి సంగమయుగం యొక్క సదాకాలిక వారసత్వం పొందకపోతే ఇంకేమి పొందినట్లు? సర్వఖజానాల యజమానికి పిల్లలుగా అయ్యి ఖజానాలతో సంపన్నంగా కాకపోతే యజమాని పిల్లలు అయ్యి ఏమి చేసినట్లు?


Created by Universal Document Converter

సఫలత మా యొక్క జన్మసిద్ధ అధికారం - ఇలా చెప్తూ సదా సఫలత యొక్క అనుభవం చేసుకోకపోతే జన్మసిద్ధ అధికారి అయ్యి ఏమి చేసినట్లు? భాగ్యవిధాత అయిన ఇద్దరి తండ్రులకు పిల్లలుగా అయ్యి సదా పదమాపద భాగ్యశాలిగా కాకపోతే ఇద్దరి తండ్రులకు పిల్లలుగా అయ్యి ఏమి చేసినట్లు? శ్రేష్ఠకర్మల యొక్క మరియు శ్రేష్ఠ చరిత్రను తయారుచేసుకునే అతి సహజవిధి, వరదాత అయిన బాబా ఇచ్చారు అయినప్పటికీ సిద్ధిస్వరూపంగా అవ్వకపోతే ఏమి చేసినట్లు?

యుద్ధం చేయటం, శ్రమ చేయటం, నెమ్మది నెమ్మదిగా విశ్రాంతిగా నడవటం ఇదే ఇష్టమా ఏమిటి? యుద్ధమైదానం ఇష్టంగా అనిపిస్తుందా? హృదయసింహాసనం ఇష్టం కాదా? ఒకవేళ సింహాసనమే ఇష్టం అయితే సింహాసనం దగ్గరికి మాయ రాదు. సింహాసనం దిగి యుద్ధమైదానంలోకి వెళ్ళినప్పుడు శ్రమ చేయవలసి వస్తుంది. కొంతమంది పిల్లలు కొట్టుకోకుండా, దెబ్బలాడకుండా ఉండలేరు ఒకవేళ ఎవరు దొరకకపోతే తమలో తామే ఏదో పునుగులాడుతూ ఉంటారు. యుద్ధం యొక్క సంస్కారం రాజ్యసింహాసనాన్ని కూడా వదిలించి యుద్ధమైదానంలోకి తీసుకువస్తుంది. ఇప్పుడు యుద్ధం యొక్క సంస్కారాన్ని సమాప్తి చేయండి. అప్పుడు చాలా సమయం యొక్క భవిష్య ప్రాలబ్ధం పొందుతారు. **అంతిమం వరకు యుద్ధం యొక్క సంస్కారం ఉంటే ఎలా అవుతారు? చంద్రవంశీ అవ్వవలసి ఉంటుంది.**

సూర్యవంశీయుల యొక్క గుర్తు - సదా సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటారు. సదా అతీంద్రియసుఖం యొక్క ఊయలలో ఊగుతూ ఉంటారు. చంద్రవంశీ రాముడిని ఎప్పుడు ఊయలలో ఊపరు, నాట్యం కూడా చూపించరు. యుద్ధం యొక్క అంబులపొదిని చూపిస్తారు. తరువాత రాజ్యభాగ్యం లభిస్తుంది. సగం రాజ్యభాగ్యం అంటే చాలా కాలం యొక్క రాజ్యభాగ్యం అవ్వలేదు కదా! అందువలన చాలా కాలం ఊయలలో ఊగుతూ ఉండండి. సర్వులతో కలిసి సంతోషంతో నాట్యం చేయండి. దీనినే సంగమయుగం యొక్క ప్రాలబ్ధస్వరూపం అంటారు. పురుషార్థం అనే మాట ఎప్పటి వరకు అంటారు? ఇప్పుడిప్పుడే పురుషార్థిగా, ఇప్పుడిప్పుడే ప్రాప్తి పొందేవారిగా ఉండాలి. సంగమయుగంలో పురుషార్థి, సత్యయుగంలో ప్రాలబ్ధి అని కాదు. సంగమయుగం యొక్క ప్రాలబ్ధీగా అవ్వాలి. ఇప్పుడిప్పుడే బీజం వేయండి ఇప్పుడిప్పుడే ఫలం తినండి. సైన్స్ వారు ఎలా అయితే ప్రతి కార్యంలో ప్రాప్తి వేగంగా పొందుతున్నారో అదేవిధంగా సైలెన్స్ శక్తి కలిగిన మీరు మీ వేగాన్ని వారికంటే తీవ్రం చేసుకోగలరు కదా! లేక ఒక జన్మలో చేస్తే రెండవ జన్మలో పొందే విధంగా ఉంటారా? వారు ధ్వని కంటే వేగంగా వెళ్ళాలను కుంటున్నారు. అన్ని కార్యాలు సెకను కంటే తక్కువ సమయంలో చేయాలనుకుంటున్నారు. ఇంత మొత్తం విశ్వాన్ని వినాశనం చాలా కొద్ది సమయంలోనే చేసేవిధంగా వారు తయారైపోయారు. మరి స్థాపనకి నిమిత్తమైన ఆత్మలు సెకనులో చేయటం, సెకనులో పొందటం ఇటువంటి వేగాన్ని అనుభవం చేసుకోలేరా? కనుక ఇప్పుడు ఏమి చేయాలో అర్థమైందా! ప్రత్యక్షఫలం తినండి. ప్రత్యక్షఫలం ఇష్టంగా అనిపించడంలేదా? శ్రమ చేసే ఫలం మంచిగా అనిపిస్తుందా? శ్రమ అనే ఎండినఫలం తిని ఎంత బలహీనంగా అయిపోయారు అంటే నయనహీనులుగా, బుద్ధిహీనులుగా, శ్రేష్ఠ కర్మ హీనులుగా అయిపోయారు. ఇప్పుడు తాజా అయిన ప్రత్యక్షఫలం తినండి. శ్రమని ప్రేమలోకి మార్చుకోండి. మంచిది.

Created by Universal Document Converter

ఈవిధంగా సదా రాజ్యవంశీ సంస్కారం కలిగిన వారికి, సదా సర్వఖజానాలకు అధికారి అంటే పిల్లల నుండి యజమానులైన పిల్లలకు, సదా సంగమయుగం యొక్క ప్రాలబ్ధం పొందే సంస్కారం కలిగిన వారికి, ప్రత్యక్షఫలం తినేవారికి, ఇటువంటి సదా ప్రాప్తి స్వరూపులకు, సదా సర్వబంధనముక్తులుగా, సంగమయుగీ జీవన్ముక్తులకు, సింహాసనాధికారి మరియు కిరీటధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## విశేషయుగం యొక్క విశేషఫలం .... 6-11-81

సదా కళ్యాణకారి అయిన శివబాబా విశ్వకళ్యాణానికి ఆధారమూర్తులైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశ్వకళ్యాణకారి బాబా, విశ్వకళ్యాణం యొక్క కార్యానికి ఆధారమూర్తులైన తన పిల్లలను చూస్తున్నారు. ఈ ఆధారమూర్తులే విశ్వపరివర్తన చేయటంలో విశేష ఆత్మలు. అటువంటి విశేష ఆత్మలను బాప్‌దాదా కూడా సదా విశేష దృష్టితో చూస్తారు. ప్రతి ఒక్క విశేష ఆత్మ యొక్క విశేషత - సదా బాప్‌దాదా ఎదురుగా స్పష్టంగా ఉంటుంది. ప్రతి ఒక పిల్లవాడు మహాన్ ఆత్మ మరియు పుణ్యాత్మ మరియు పురుషోత్తములు అంటే దేవాత్మలు. విశ్వపరివర్తనకు నిమిత్త ఆత్మలు. ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు ఈ విధంగా భావించి నడుస్తున్నారా? ఎలా ఉండేవారు మరియు ఎలా అయ్యారు? ఈ మహాన్ తేడా సదా ఎదురుగా ఉంటుందా? ఈ అంతరం (తేడా) యొక్క స్మృతి, మహామంత్ర స్వరూపంగా సహజంగా తయారు చేస్తుంది. ఇలా అనుభవం చేసుకుంటున్నారా? ఏవిధంగా అయితే బాబా ఎదురుగా ప్రతీ ఒక్క పిల్లవాడు విశేష ఆత్మగా ఉంటారు అదేవిధంగా మీరందరు కూడా మీ యొక్క విశేషత మరియు సర్వుల యొక్క విశేషతనే సదా చూస్తున్నారా? మురికిలో ఉండే కమలాన్ని సదా చూస్తున్నారా? లేక మురికి మరియు కమలం రెండూ చూస్తున్నారా? సంగమయుగం విశేషయుగం కనుక విశేషయుగంలో విశేష ఆత్మలైన మీకు విశేషమైన పాత్ర ఉంది. ఎందుకంటే బాప్‌దాదాకి సహయోగి ఆత్మలు. **విశేష ఆత్మల యొక్క కర్తవ్యం ఏమిటి? స్వయం యొక్క విశేషత ద్వారా విశేష కార్యంలో ఉండటం అంటే మీ యొక్క విశేషతను కేవలం మనస్సులో లేదా మాట ద్వారా వర్ణన చేయటం కాదు కానీ విశేషత ద్వారా విశేషకార్యం చేసి చూపించాలి. ఎంతగా మీ యొక్క విశేషతలను మనసాసేవ లేదా వాచా, కర్మణా సేవలలో ఉపయోగిస్తారో అంతగా ఆ విశేషత వృద్ధి అవుతూ ఉంటుంది.** సేవలో ఉపయోగించటం అంటే ఒక బీజంతో అనేక ఫలాలు పొందటం. ఈ విధంగా స్వయాన్ని పరిశీలన చేసుకోండి - ఈ శ్రేష్ఠజీవితంలో బాబా ద్వారా ఏదైతే విశేషత జన్మసిద్ధ అధికార రూపంలో లభించిందో దానిని కేవలం బీజ రూపంలోనే ఉంచానా లేక సేవ యొక్క భూమిలో వేసి విస్తారం పొందానా? అంటే మీ యొక్క స్వరూపం మరియు సేవ యొక్క సిద్ధిస్వరూపాన్ని అనుభవం చేసుకున్నారా? బాప్‌దాదా అయితే జన్మతోనే పిల్లలందరికీ అదృష్టరేఖను గీసారు. జన్మతోనే ప్రతి ఒక్కరి మస్తకంలో అదృష్ట సితార మెరిసే ఉంది. ఏ పిల్లవాడు ఈ అదృష్టం నుండి వంచితంగా లేరు. ఈ అదృష్టాన్ని మేల్కొల్పుకునే వచ్చారు. అయినప్పటికీ తేడా దేనిలో వస్తుంది? చెప్పాను కదా - కొంతమంది ఈ వరదానం యొక్క బీజాన్ని, అదృష్టం యొక్క బీజాన్ని, లేక జన్మసిద్ధ అధికారం యొక్క బీజాన్ని విస్తారంలోకి తీసుకువస్తున్నారు, కొంతమంది బీజాన్ని కార్యంలోకి తీసుకురాని కారణంగా శక్తిహీనంగా

Created by Universal Document Converter